
సాక్షి విశాఖపట్నం

గురువారం । 21 । డిసెంబర్ । 2023



'విదేశీ విద్య' సాయం అందజేత

జగనన్న విదేశీ విద్యాదీవెన, జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహక నిధులను సీఎం జగన్ బుధవారం విడుదల చేశారు. 10లో



వైకుంఠ ఏకాదశికి ఏర్పాట్లు

సింహగిరిపై ఈ నెల 23న వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని వైభవంగా నిర్వహించేందుకు చురుగ్గా ఏర్పాట్లు చేస్తున్నారు. 10లో

బాక్సింగ్ పోటీల్లో విశాఖ కుర్రాళ్ల సత్తా



సీఎం కప్ బాక్సింగ్ పోటీలు ఫైనల్స్‌కు చేరుకున్నాయి. ఈ పోటీల్లో విశాఖ కుర్రాళ్లు సత్తా చాటుతున్నారు. 10లో

న్యూస్‌రీల్

నేటి సీఎం పర్యటనకు ఏర్పాట్లు పూర్తి



చింతపల్లిలో సిద్ధమైన సభా ప్రాంగణం



సాక్షి, పాడేరు: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గురువారం చింతపల్లిలో పర్యటించనున్నారు. ఈ మేరకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది. కలెక్టర్ సుమిత్‌కుమార్, ఐటీడీఏ పీవో వి.అభిషేక్, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పర్యవేక్షించారు. సభ జరిగే డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాట్లు పూర్తి చేశారు. సీఎం జగన్ గన్నవరం నుంచి బయలుదేరి 9.50 గంటలకు విశాఖ విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడ నుంచి హెలికాప్టర్‌లో చింతపల్లికి సమీపంలో చౌడుపల్లి వద్ద సిద్ధం చేసిన హెలిప్యాడ్‌కు ఉదయం 10.30 గంటలకు చేరుకుంటారు. అక్కడ నుంచి రోడ్డు మార్గంలో చింతపల్లి వెళ్తారు. అదే ప్రాంతంలోని గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలను సందర్శిస్తారు. 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తారు. అక్కడ నుంచి డిగ్రీ కళాశాల మైదానంలోని సభకు సీఎం వెళతారు. సభ ముగిసిన అనంతరం చౌడుపల్లి హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. అక్కడ కొద్దిసేపు వైఎస్సార్‌సీపీ నేతలతో మాట్లాడతారు. మధ్యాహ్నం 1.30 గంటలకు హెలికాప్టర్‌లో విశాఖ ఎయిర్‌పోర్టుకు ప్రయాణమవుతారు. అక్కడ నుంచి 2.10 గంటలకు విమానంలో గన్నవరం ఎయిర్‌పోర్టుకు బయలుదేరుతారు.

సీఎం జగన్ జన్మదిన వేడుకలకు ఏర్పాట్లు



మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు

కొమ్మాది: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం జిల్లా అంతటా ఘనంగా నిర్వహించాలని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు పిలుపునిచ్చారు. పార్టీ అనుబంధ విభాగాల జిల్లా అధ్యక్షులతో బుధవారం ఎండాడలోని పార్టీ కార్యాలయంలో సమావేశమయ్యారు. వాడవాడలా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని వారికి సూచించారు.

29న తపాలశాఖ అదాలత్

ఎంవీపీకాలనీ: తపాలా వినియోగదారుల సమస్యలు, ఫిర్యాదుల పరిష్కారానికి ఈ నెల 29న డివిజినల్ లెవల్ డాక్ అదాలత్ నిర్వహించనున్నట్లు సీనియర్ సూపరింటెండెంట్ కార్యాలయం (ఏవీఎన్ కళాశాల) ఓ ప్రకటనలో తెలిపింది. జిల్లాకు చెందిన తపాలా వినియోగదారులు వారి సమస్యలను ఈ నెల 28వ తేదీలోపు సీనియర్ సూపరింటెండెంట్ కార్యాలయంలో అందజేయాలని పేర్కొంది.

సకలం.. సచివాలయం

గ్రామ సచివాలయాల వ్యవస్థ రాకముందు జన్మభూమి కమిటీలతో పడిన కష్టాలు గుర్తున్నాయా? విత్తనాలు, ఎరువుల కోసం మండల కేంద్రాల్లో తెల్లవారుజాము నుంచి క్యూలో నిల్చొన్న రోజులు మర్చిపోగలమా? పింఛన్.. రేషన్ కార్డు.. ఇంటి పట్టా.. ఇలా ఏం కావాలన్నా.. ప్రజలకు ఏ సమస్య వచ్చినా.. మండల కేంద్రానికి లేదా జిల్లా కేంద్రానికి వెళ్లిన రోజులెన్నో కదా.. ఇంత చేసి.. కాళ్లరిగేలా తిరిగినా పని జరిగేదా? ప్చ్..

ఇప్పుడు..

గ్రామ సచివాలయాల్లో అర్జీ పెట్టుకున్న 72 గంటల్లోనే సమస్యకు పరిష్కారం లభిస్తోంది. ఇంటికే పింఛన్ వస్తుంది. రైతే రాజయ్యాడు. ప్రభుత్వ సేవలు మన ముంగిటకే వస్తున్నాయి. గ్రామాలే దేశాభివృద్ధికి పట్టుగొమ్మలన్న గాంధీజీ మాటలు ఆచరణలోకి తెచ్చేందుకు ఇన్నాళ్లు పట్టింది. 2019లో అధికారం చేపట్టిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాపూజీ మాటకు.. పూలబాట వేశారు. సచివాలయ వ్యవస్థ ఏర్పాటై నాలుగేళ్లు పూర్తయ్యాయి. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా గురువారం గ్రామ/వార్డు సచివాలయాల దినోత్సవంగా నిర్వహిస్తున్నారు.



భీమిలి మండలం టి.నగర పాలెంలో సచివాలయ భవనం

- జిల్లాలో 607 గ్రామ/వార్డు సచివాలయాల ఏర్పాటు
- 4,750 మంది ఉద్యోగులు, 12,408 వలంటీర్లు
- ఇప్పటివరకు 19,35,955 మందికి సేవలు
- అత్యధికంగా రెవెన్యూలో 8,89,877 మందికి లబ్ధి
- నేడు గ్రామ/వార్డు సచివాలయాల దినోత్సవం



విధులు నిర్వర్తిస్తున్న సచివాలయ ఉద్యోగులు

సచివాలయాల పరిధిలో పరిష్కరించిన కొన్ని విభాగాల వినతులు

విభాగం	వినతులు
రెవెన్యూ	8,89,877
బిల్ పేమెంట్స్	4,94,749
ఆధార్	1,46,308
మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్	1,11,274
సివిల్ సప్లయ్స్	66,966
గ్రామ,వార్డు సచివాలయాలు	34,872
కార్మిక శాఖ	34,872
స్టాంపులు, రిజిస్ట్రేషన్లు	34,851
పంచాయతీరాజ్	34,426
వైద్యారోగ్యం	30,552
ఈపీడీసీఎల్	16,183
ఇంధనరంగం	5,621
గ్రామీణాభివృద్ధి	4,071
పోలీస్	2,043
ఎస్ఎస్ఎల్ఆర్	1,533
హోం	766
నేషనల్ కెరీర్ సర్వీస్	379

సాక్షి, విశాఖపట్నం: గ్రామ వార్డు సచివాలయాల వ్యవస్థ ఏర్పాటు చేయడం ద్వారా గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిజం చేశారు. ప్రజలకు పాలనను మరింత చేరువ చేస్తూ.. సేవలన్నింటినీ వారి చెంతకే తీసుకొచ్చారు. 545 ప్రభుత్వ సేవలు అందిస్తుండగా.. ప్రతీ సమస్యను పరిష్కరించడంలో సచివాలయ సిబ్బంది ముఖ్య భూమిక పోషిస్తున్నారు. మరో వైపు కీలకమైన ఆధార్ సేవలు కూడా సచివాలయాల్లో అందుబాటులోకి వచ్చాయి. విభిన్న సేవలందిస్తున్న సచివాలయాలను 2019 అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా ప్రారంభించారు.

విశాఖ జిల్లాలో 607 గ్రామ, వార్డు సచివాలయాలున్నాయి. ఇందులో జీవీఎంసీ పరిధిలో 554 వార్డు సచివాలయాలుండగా.. మిగిలిన మండలాల పరిధిలో 53 గ్రామ సచివాలయాలున్నాయి. వార్డులు, గ్రామాల్లో నివసించే రైతు నుంచి కూలీ వరకు అన్ని వర్గాలకు అవసరమైన సేవలను నిర్ణీత కాల వ్యవధిలో అందిస్తున్నారు. తద్వారా ఎవరి సిఫార్సులు, రాజకీయ జోక్యం లేకుండా.. అర్హతే ప్రామాణికంగా ఉన్న ఊరు/వార్డుల్లోనే ప్రజలకు ప్రభుత్వ సేవలు, పథకాలు అందుతున్నాయి.

గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా జనన ధ్రువీకరణపత్రం నుంచి బియ్యం కార్డు, ఆరోగ్య శ్రీ కార్డు, పెన్షన్ కార్డు, ఇంటి స్థలం పట్టా, ఆదాయ ధ్రువీకరణ పత్రం, రైతులకు అవసరమైన భూ రికార్డులు, విద్యుత్, మంచినీటి కనెక్షన్ వంటి మొత్తం 545 సేవలను నిర్ణీత గడువులోగా ప్రజలకు అందిస్తున్నారు. గతంలో ప్రభుత్వ సేవలతో పాటు రేషన్ కార్డు కావాలన్నా, పెన్షన్ కావాలన్నా మండల, డివిజన్, జిల్లా కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా ప్రదక్షిణలు చేసినా మంజూరు అయ్యేవి కావు. పైగా లంచాలు ఇచ్చిన వారికి, పలుకుబడి ఉన్న వారికే అరకొరగా మంజూరయ్యేవి. ఇప్పుడు అందుకు పూర్తి భిన్నంగా సేవలందుతున్నాయి.

ప్రతి రోజూ గ్రీవెన్స్

ప్రతి సచివాలయ పరిధిలోనూ సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యమివ్వాలన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలకు అనుగుణంగా.. రోజూ గ్రీవెన్స్ నిర్వహిస్తున్నారు. మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సచివాలయ పరిధిలోని ప్రజలు తమ సమస్యలను సిబ్బంది దృష్టికి తీసుకునే వెసులుబాటు కల్పించారు. విభిన్న రకాల సేవలు అందుబాటులో ఉన్న నేపథ్యంలో.. వాటిని సద్వినియోగం చేసుకోవాలని సచివాలయ ఉద్యోగులు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఇప్పటి వరకు గ్రీవెన్స్ ద్వారా 19,35,955 వినతులు రాగా.. ఇందులో 90 శాతం వినతులను పరిష్కరించారు. వీటిలో రెవెన్యూ, బిల్ పేమెంట్, ఆధార్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, సివిల్ సప్లై విభాగాలకు సంబంధించిన వినతులు ఎక్కువగా ఉన్నాయి.

దూకుడు పెంచిన సిబ్బంది

ఒక్కో సచివాలయంలో ప్రజల కోసం 35 ప్రభుత్వ శాఖలకు సంబంధించి 545 సేవలను అందుబాటులోకి తీసుకొచ్చారు. అయితే ఆరు నెలల కిందట వరకు సేవలందించే విషయంలో జిల్లాలోని సచివాలయాలు కాస్త వెనుకంజలో ఉన్నాయి. కలెక్టర్ డా.మల్లికార్జున, జేసీ కె.ఎస్.విశ్వనాథన్, డీఆర్వో మోహన్ కుమార్ సచివాలయ సిబ్బందితో సమీక్ష నిర్వహించి.. సేవలందించే విషయంలో దూకుడు ప్రదర్శించాలని ఆదేశించారు. అప్పటి నుంచి జిల్లా సచివాలయాలు గేరు మార్చాయి. సేవలందించే విషయంలో టాప్-5లోకి దూసుకెళ్లాయి. ఆధార్ సేవలందించే విషయంలోనూ జిల్లా సచివాలయాలు జోరు పెంచాయి. ఆధార్ అప్‌డేషన్‌పై రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న విప్లవాత్మక నిర్ణయం.. ప్రజలను ఇబ్బందుల నుంచి దూరం చేసింది. జిల్లాలో 4,750 మంది సచివాలయ ఉద్యోగులుండగా.. 12,408 వలంటీర్లు సేవలందిస్తున్నారు.

పారదర్శకంగా సేవలు



గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థ ద్వారా ఉన్న ప్రాంతంలోనే ప్రజలకు ప్రభుత్వ సేవలందుతున్నాయి. ప్రతి సేవకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నిర్దిష్ట గడువు విధించారు. సచివాలయాలకు వచ్చే అర్జీలను పరిష్కరించేందుకు కలెక్టర్, జేసీ, డీఆర్వో నిరంతరం సలహాలు, సూచనలందిస్తున్నారు. దానికి అనుగుణంగా సచివాలయ ఉద్యోగులను ఎప్పటికప్పుడు మోనటరింగ్ చేస్తున్నాం. ఇప్పుడు మంచి ఫలితాలు వస్తున్నాయి.

– పూర్ణిమాదేవి, డీఎల్‌డీవో, విశాఖపట్నం

వేల మందికి ఉద్యోగాలు



ఈ ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థలో డిజిటల్ అసిస్టెంట్‌గా ఉద్యోగం దక్కింది. నాలాగే రాష్ట్రంలో వేలాది మందికి ఉద్యోగాలు లభించాయి. మా సచివాలయానికి రోజూ పదుల సంఖ్యలో ప్రజలు వచ్చి, వారి సమస్యలు పరిష్కరించాలని దరఖాస్తు చేసుకుంటారు. వారి సమస్యలను పరిష్కరించేందుకు మా ఉద్యోగులందరం కృషి చేస్తున్నాం. ప్రజలకు ముంగిట్లో ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందడమంటే ఇదే.

– భైరి నళిని, డిజిటల్ అసిస్టెంట్, గుర్రంపాలెం సచివాలయం

సంతృప్తిగా సేవలందిస్తున్నా..



నా పరిధిలో ఉన్న ప్రతి ఇంటికీ నేను ఒక కుటుంబ సభ్యుడుగా మారిపోయాను. అన్ని ప్రభుత్వ పథకాలు దగ్గరుండి అందిస్తున్నాను. ఈ సేవలు చాలా సంతృప్తినిస్తున్నాయి. గత ప్రభుత్వం నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి మోసం చేసింది. వైఎస్సార్ సీపీ అధికారంలోకి రాగానే వలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజలకు ప్రభుత్వాన్ని మరింత దగ్గర చేసింది. ఉదయాన్నే పింఛన్ అందిస్తున్నప్పుడు లబ్ధిదారులు ఇచ్చే దీవెనలు చాలా ఆనందాన్నిస్తున్నాయి.

– అక్కిరెడ్డి, ఎర్రినాయుడు, గ్రామ వలంటీరు

మంచి రోజులొచ్చాయి



గతంలో ఏ పని కావాలన్నా మండల కేంద్రానికి వెళ్లేవాళ్లం. అక్కడ అధికారులు సరిగా ఉండే వారు కాదు. ఎన్ని సార్లు వెళ్లినా మా సమస్య పరిష్కారం అవుతుందన్న గ్యారెంటీ ఉండేది కాదు. ఇప్పుడు రోజులు మారిపోయాయి. ఇంటి దగ్గరికే వలంటీరు వస్తున్నారు. సమస్యలేమైనా ఉన్నాయా అని అడుగుతున్నారు. దగ్గరలోని సచివాలయానికి వెళ్తే పని జరిగిపోతోంది. మాకు సొంత గూడు వచ్చింది. పిల్లలకు విద్యా దీవెన, వసతి దీవెన అందుతోంది.

– నక్క వరలక్ష్మి, లబ్ధిదారు, అక్కిరెడ్డిపాలెం

జనవరి 25 నాటికి 48 వేల 24/7 కుళాయి కనెక్షన్లు

అధికారులకు జీవీఎంసీ కమిషనర్ ఆదేశం



పనులు పరిశీలిస్తున్న జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ

డాబాగార్డెన్స్: జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ బుధవారం మర్రిపాలెంలోని 24 గంటల తాగునీటి సరఫరా పథకం ప్రాజెక్టును పరిశీలించారు. ప్రాజెక్ట్ వివరాలు, నీటి సరఫరా విధానాన్ని పర్యవేక్షక ఇంజినీర్ కె.వి.ఎస్.రవిని అడిగి తెలుసుకున్నారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పర్యవేక్షక ఇంజినీర్ రవి, ఎన్‌సీసీ సంస్థ ప్రతినిధి రంగారావు ఈ పథకం స్మార్ట్ వాటర్ వర్కింగ్ సిస్టం గురించి వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఏడీబీ నిధులతో చేపట్టిన 24 గంటల తాగునీటి సరఫరా పథకం నుంచి 40.39 స్క్వేర్ కిలోమీటర్ల మేర 48 వేల కనెక్షన్లు లక్ష్యం కాగా.. ప్రస్తుతం 15 వేల నీటి కనెక్షన్ల ద్వారా నీటి సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. మిగిలిన నీటి కనెక్షన్లను త్వరితగతిన పూర్తి చేయాలని ఎస్ఈ రవిని ఆదేశించారు. ఆధునిక వ్యవస్థ ద్వారా పైపులైన్లను మరమ్మతులు ముందుగానే గుర్తించి.. ప్రజలకు ఇబ్బంది లేకుండా నీరు అందించే వ్యవస్థను పటిష్ట పరచాలన్నారు. పద్మనాభపురంలో పంపింగ్ హౌస్ స్థల వివాదంపై వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. మొత్తం 6 రిజర్వాయర్లలో నాలుగు రిజర్వాయర్లు ఇప్పటికే పూర్తయ్యాయని, మిగిలిన రెండు రిజర్వాయర్లను వెంటనే పూర్తి చేయాలన్నారు. తాగునీటి పైపులైన్లు పనులు జనవరి 25 నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. బకాయి నిధుల విషయమై ప్రభుత్వానికి లేఖ రాయాలని సూచించారు. పర్యవేక్షక ఇంజినీర్ వేణుగోపాల్, కార్యనిర్వాహక ఇంజినీర్ మత్స్యరాజు, జోన్-5 కమిషనర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పలాస పాసింజర్ రద్దు

తాటిచెట్లపాలెం: వాల్తేర్ డివిజన్ పరిధి తిలారు-ఉర్లాం సెక్షన్‌లో జరుగుతున్న ఆధునికీకరణ పనుల నిమిత్తం విశాఖపట్నం-పలాస-విశాఖపట్నం(07470/07471) పాసింజర్ స్పెషల్ రైలును ఈ నెల 21 నుంచి 23వ తేదీ వరకు రద్దు చేస్తున్నట్లు వాల్తేర్ డివిజన్ సీనియర్ డీసీఎం త్రిపాఠి తెలిపారు. ప్రయాణికులు మార్పులను గమనించి సహకరించాలని కోరారు.



ప్రజాప్రతినిధులు Vs అధికారులు



ఆటకు సిద్ధమవుతున్న ఆంధ్రా జెయింట్స్(ప్రజాప్రతినిధులు), ఆంధ్రా వారియర్స్(అధికారులు) జట్ల సభ్యులు



మంత్రి సీదిరి బౌలింగ్ ప్రాక్టీస్



బ్యాటింగ్‌లో రాణించిన మంత్రి అమర్

- వైఎస్సార్ స్టేడియంలో రసవత్తరంగా 'ఆడుదాం ఆంధ్ర' ట్రయల్ మ్యాచ్
- విజయం సాధించిన ఆంధ్రా వారియర్స్

విశాఖ స్పోర్ట్స్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన ఆడుదాం ఆంధ్రా టోర్నమెంట్‌లో భాగంగా బుధవారం జరిగిన క్రికెట్ పోటీ రసవత్తరంగా జరిగింది. పీఎంపాలెంలోని వైఎస్సార్ ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో జరిగిన ట్రయల్ మ్యాచ్‌లో ప్రజాప్రతినిధులు, అధికారుల జట్లు తలపడ్డాయి. పదేసి ఓవర్లతో రెండు ఇన్నింగ్స్‌గా మ్యాచ్ జరిగింది. ఆంధ్రా వారియర్స్ జట్టుకు నగర పోలీస్ కమిషనర్ ఎ.రవిశంకర్ నాయకత్వం వహించగా.. మరో రెండు బంతులుండగానే ఆంధ్రా జెయింట్స్‌పై విజయం సాధించింది. ఆంధ్రా జెయింట్స్‌కు నాయకత్వం వహించిన రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ తొలుత బ్యాటింగ్ ఎంచుకున్నారు.

ఆ జట్టు 10 ఓవర్లకు 118 పరుగులు చేసింది. అమర్‌నాథ్ 35 పరుగులు చేయగా సందీప్ 62 పరుగులతో నిలిచారు. ప్రతిగా ఆంధ్రా వారియర్స్ 117 పరుగులు చేసింది. త్రినాథ్ 37, సంతోష్ 44 పరుగులు చేశారు. రెండో ఇన్నింగ్స్‌లో ఆంధ్రా జెయింట్స్ 80 పరుగులు చేసింది. మొదటి ఇన్నింగ్‌లో ఓ పరుగు కలుపుకుని ఆంధ్రా జెయింట్స్ 81 పరుగులు సాధించినట్లయింది. 82 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆంధ్రా వారియర్స్ మరో రెండు బంతులు మిగిలి ఉండగానే విజయం సాధించింది.

ఆడుదాం ఆంధ్రకు అంతా సిద్ధం



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ మల్లికార్జున, కమిషనర్ సాయికాంత్ వర్మ


మహారాణిపేట: ఆడుదాం ఆంధ్ర కార్యక్రమ నిర్వహణపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో సమీక్షించారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి బుధవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌కు జిల్లా నుంచి కలెక్టర్ ఎ.మల్లికార్జున పాల్గొన్నారు. జిల్లాలో ఈ నెల 26 నుంచి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమ నిర్వహణ కోసం తీసుకున్న చర్యలను వివరించారు. అందరినీ భాగస్వామ్యం చేస్తూ.. కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామన్నారు. జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ, జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాథన్, జిల్లా పరిషత్ సీఈవో ఎం.పోలినాయుడు, డీఎస్‌డీవో జూన్ గాలియట్, ఇతర అధికారులు హాజరయ్యారు.



నేవీ సహాయక యంత్రాలపై వర్క్‌షాప్

సింథియా: విశాఖలోని మెషనరీ ట్రయల్స్ యూనిట్ ద్వారా సహాయక యంత్రాలపై గురువారం వర్క్‌షాప్ జరిగింది. యంత్రాల పనితీరు మెరుగుపరచడం, ఆపరేషన్ స్కిల్స్ వ్యూహాలపై ప్రదర్శన ఆకట్టుకుంది.





వైకుంఠ ఏకాదశికి చురుగ్గా ఏర్పాట్లు

- సింహగిరికి 50 వేల మంది భక్తులు వస్తారని అంచనా
- దేవస్థానం ఈవో శ్రీనివాసమూర్తి


సింహగిరిపై ట్రస్ట్‌బోర్డు సభ్యులతో కలిసి ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఈవో శ్రీనివాసమూర్తి

సింహాచలం : వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని సింహగిరిపై ఈ నెల 23న వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చురుగ్గా చేస్తున్నట్టు సింహాచలం దేవస్థానం ఈవో ఎస్.శ్రీనివాసమూర్తి తెలిపారు. దేవస్థానం ట్రస్ట్‌బోర్డు సభ్యులతో కలిసి ఏర్పాట్లను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి ఉత్సవం నిర్వహణపై ఇప్పటికే అన్నిశాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించామన్నారు. ఆయా శాఖల అధికారులతో ఫీల్డు విజిట్ కూడా చేశామని తెలిపారు. 23న తెల్లవారుజామున ఒంటి గంట నుంచి వైదిక కార్యక్రమాలు ప్రారంభమవుతాయన్నారు. 4.45 గంటల నుంచి ఉత్తర ద్వారం ద్వారా స్వామి దర్శనం ధర్మకర్తలు, ట్రస్టుబోర్డు సభ్యులు, వీవీపీలకు కల్పిస్తామని తెలిపారు. తదుపరి స్వామిని ఆలయ ఉత్తర రాజగోపురం వద్ద వేంజేపచేసి 5.30 గంటల నుంచి భక్తులకు దర్శనాలు కల్పిస్తామన్నారు. ఉదయం 11.30 గంటల వరకు ఉత్తరద్వార దర్శనం లభిస్తుందన్నారు. తదుపరి స్వామికి సింహగిరి మాడవీధిల్లో తిరువీధి నిర్వహిస్తామని తెలిపారు. స్వామి వారి ఉత్తర ద్వార దర్శనానికి 50 వేల మంది భక్తులు వస్తారని అంచనా వేసినట్టు తెలిపారు. ఉచిత, రూ.100, రూ.300 టిక్కెట్లతోపాటు రూ.500 ఉత్తర ద్వార దర్శనం టిక్కెట్లు కూడా అందుబాటులో ఉంచినట్టు తెలిపారు. కంట్రోల్ రూమ్, వైద్య శిబిరం ఏర్పాటు చేస్తామన్నారు. ఉత్తర ద్వార దర్శనం అనంతరం ఎవరికీ అంతరాలయ దర్శనం ఉండదని తెలిపారు. ఆలయ నీలాద్రిగుమ్మం వద్ద నుంచే స్వామి వారి మూలవిరాట్ కనిపించేలా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. దర్శనానంతరం బయటకి వచ్చే భక్తులకు దక్షిణ రాజగోపురం వద్ద ఉచిత ప్రసాదం పంపిణీ చేస్తామన్నారు. అన్నప్రసాద భవనంలో పొంగలి అందిస్తామని తెలిపారు. క్యూలోని భక్తులకు వలంటీర్ల ద్వారా తాగు నీరు అందిస్తామని, మరుగుదొడ్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆయనతోపాటు ట్రస్ట్‌బోర్డు సభ్యులు గంట్ల శ్రీనుబాబు, వారణాసి దినేష్‌రాజ్, ఈఈలు శ్రీనివాసరాజు, రాంబాబు, ఏఈ హరి, సూపరింటెండెంట్ కనకరాజు, తదితరులు పాల్గొన్నారు.

వాయిదాల్లో విద్యుత్ బిల్లుల చెల్లింపునకు సహకరించండి

- మంత్రి అమర్‌నాథ్‌కు సీ నాయకులు విజ్ఞప్తి

ఉక్కునగరం: వాయిదాల్లో స్టీల్‌ప్లాంట్ విద్యుత్ బిల్లుల చెల్లింపునకు సహకరించాలని ఉక్కు అధికారుల సంఘం (సీ) నాయకులు రాష్ట్ర పరిశ్రమల శాఖా మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌ను కోరారు. బుధవారం వారు మంత్రిని ఆయన నివాసంలో కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. స్టీల్ ప్లాంట్ అవసరమైన విద్యుత్‌ను బొగ్గు ఆధారితంగా థర్మల్ పవర్ ప్లాంట్‌లో స్వయంగా తయారు చేసుకుంటుందన్నారు. 2021లో దేశవ్యాప్తంగా వచ్చిన విద్యుత్ సంక్షోభం వల్ల స్టీల్‌ప్లాంట్‌కు కోల్ ఇండియా బొగ్గు సరఫరా తగ్గించి వేసిందన్నారు. దీని వల్ల రాష్ట్ర ప్రభుత్వం నుంచి విద్యుత్‌ను అధికంగా కొనుగోలు చేయాల్సి వచ్చిందన్నారు. 2021 వరకు విద్యుత్ బిల్లు రూ.20 కోట్లు కాగా ఇప్పుడు ఆ బిల్లు రూ.80 కోట్లుకు పైగా చేరిందన్నారు. ఇటీవల తలెత్తిన ప్లాంట్ ఆర్థిక సంక్షోభం వల్ల విద్యుత్ బిల్లు చెల్లింపు ఇబ్బందికరంగా మారిందన్నారు. వాయిదా పద్ధతిలో చెల్లింపు ద్వారా విశాఖ ఉక్కుకు చేయూత నివ్వాలని వారు విజ్ఞప్తి చేశారు. దీనిపై మంత్రి స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడతానని హామీ ఇచ్చినట్టు సీ అధ్యక్షుడు కాటం చంద్రరావు, ప్రధాన కార్యదర్శి కె.వి.డి. ప్రసాద్ తెలిపారు.

'విదేశీ విద్య' సాయం రూ.2.23 కోట్లు

- విదేశీ విద్యా దీవెన, సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహక నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రి
- వర్చువల్‌గా జిల్లా నుంచి పాల్గొన్న కలెక్టర్ మల్లికార్జున


సీఎం వీడియో కాన్ఫరెన్స్‌లో విశాఖ నుంచి పాల్గొన్న కలెక్టర్ మల్లికార్జున

మహారాణిపేట: విద్యార్థుల ఆశయాలకు అనుగుణంగా ఆర్థిక చేయూతనిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న విదేశీ విద్యాదీవెన, జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహక నిధులను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం విడుదల చేశారు. ఈ రెండు పథకాల్లో భాగంగా జిల్లా నుంచి 24 మంది విద్యార్థులు రూ.2,23,23,020 మేర లబ్ధి పొందారు. 2022–23, 2023– 24 సంవత్సరాలకు జగనన్న విదేశీ విద్యాదీవెన, 2023–24 సంవత్సరాలకు జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకాలను తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్ విధానంలో ముఖ్యమంత్రి బటన్ నొక్కి వారి ఖాతాల్లో జమ చేశారు.

» జిల్లాలో 2022–23లో జగనన్న విదేశీ విద్యాదీవెన కింద 12 మంది విద్యార్థులు లబ్ధి పొందగా.. రూ.1.12 కోట్లు, 2023–24లో ఏడుగురికి రూ.1.6 కోట్లు, జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం కింద ఐదుగురికి రూ.5 లక్షలు వెరసి 24 మంది విద్యార్థులు ప్రయోజనం పొందారు. ముఖ్యమంత్రి ప్రసంగం అనంతరం జిల్లాలోని అర్హులైన విద్యార్థుల తల్లిదండ్రులకు రూ.2,23,23,020 విలువ గల మెగా చెక్కును కలెక్టర్ డాక్టర్ మల్లికార్జున, సంబంధిత అధికారులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఎం.పోలి నాయుడు, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకుడు కె.రామారావు, బీసీ సంక్షేమ అధికారి కె.శ్రీదేవి, ఇతర జిల్లా అధికారులు, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

నాన్న మృతితో చదువు ఆగిపోతుందనుకున్నా..



గాజువాకలోని రాజీవ్ నగర్ కాలనీలో నివాసం ఉంటున్నాం. నా తండ్రి మరణించడంతో చదువు మధ్యలోనే ఆగిపోతుందని బాధపడ్డాను. ఇటువంటి తరుణంలో ప్రభుత్వం పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ అందించడం నాకు వరమైంది. ప్రభుత్వం ఇచ్చిన ప్రోత్సాహంతో ఎంబీబీఎస్ పూర్తి చేశాను. ప్రస్తుతం ప్రభుత్వం ఇచ్చిన భరోసాతో సివిల్స్‌కు ప్రిపేర్ అవుతున్నాను. ప్రిలిమ్స్ పూర్తయ్యాయి. ఇంకా మెయిన్స్ రాయాల్సి ఉంది. ఇటువంటి పథకాన్ని పెట్టి మాలాంటి వారిలో భరోసా నింపిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు.

– యు.వంశీవర్మ, ఎంబీబీఎస్, గాజువాక

తొలి రోజు 9 మందికీ నెగిటివ్

మహారాణిపేట : దేశంలో కరోనా కేసులు పెరుగుతున్నట్లు ప్రచారం నేపథ్యంలో విశాఖలో బుధవారం తొలిసారిగా 9 మందికి పరీక్షలు నిర్వహించగా, అందరికి నెగిటివ్ వచ్చినట్టు ఏఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.బుచ్చిరాజు తెలిపారు. తాజా పరిస్థితుల నేపథ్యంలో కరోనా నిర్ధారణ పరీక్షల సంఖ్య పెంచుతామన్నారు. గురువారం నుంచి లక్షణాలు కలిగిన అందరికి పరీక్షలు చేయాలని నిర్ణయించినట్టు డీఎంహెచ్‌వో డాక్టర్ పి.జగదీశ్వరరావు తెలిపారు. 9 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 63 అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కేజీహెచ్‌లోను, విశాఖ విమానాశ్రయంలో కూడా పరీక్షలు నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ వేరియంట్‌లో జ్వరం, ముక్కు కారడం, గొంతునొప్పి, తలనొప్పి లక్షణాలు ఉంటాయన్నారు. కొంత మందిలో శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని తెలిపారు.

డీఆర్‌ఎం కార్యాలయంలో సమన్వయ కమిటీ సమావేశం


వియత్నాం ప్రతినిధులతో వాల్తేర్ డివిజన్ డీఆర్‌ఎం సౌరభ్ ప్రసాద్

తాటిచెట్లపాలెం : దొండపర్తిలోని డివిజినల్ రైల్వే మేనేజర్ కార్యాలయంలో ఏపీ ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డుతో డీఆర్‌ఎం సౌరబ్ ప్రసాద్ ఆధ్వర్యంలో సమన్వయ కమిటీ సమావేశం బుధవారం నిర్వహించారు. వియత్నాం ప్రావిన్షియల్ నేషనల్ అసెంబ్లీకి చెందిన 19 మంది సభ్యులు ఏపీ ఈడీబీ సభ్యులతో కలిసి పాల్గొని, ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న రైల్వే అభివృద్ధి ప్రాజెక్టులపై చర్చించారు. ఈ సందర్భంగా పలు సూచనలు, సలహాలు సభ్యుల నుంచి స్వీకరించారు. రాబోయే రోజుల్లో పరస్పర అభివృద్ధి కోసం తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఇరు ప్రాంతాలకూ లబ్ధి, సహకారం, సాంకేతికత బదిలీపై ప్రధానంగా చర్చించారు. అంతర్జాతీయ సంబంధాల మెరుగుకు ఈ సమావేశం ఎంతో ఉపయోగపడుతుందని ఇరుపక్షాల ప్రతినిధులు తెలియజేశారు. ఎక్స్‌టర్నల్ ఎంగేజ్‌మెంట్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు (ఏపీఈడీబీ) తరఫున కె.ప్రకాష్‌బాబు, ప్రావిన్షియల్ పార్టీ కమిటీ సెక్రటరీ ఎన్‌గో థన్‌హ డాన్హ్, రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ చీఫ్ ప్రాజెక్టు మేనేజర్ పీఆర్ నాయుడు, రైల్వే కన్‌స్ట్రక్షన్ చీఫ్ ఇంజినీర్ కె.ధనుంజయరావు, ఏడీఆర్‌ఎం సుధీర్‌కుమార్ గుప్తా, వియత్నాం ప్రతినిధులు, వాల్తేర్ డివిజన్ ముఖ్య అధికారులు పాల్గొన్నారు.

గుడివాడ అప్పన్న చిరస్మరణీయుడు

- డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు


గుడివాడ అప్పన్న విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు, మంత్రి గుడివాడ అమర్‌నాథ్

అక్కిరెడ్డిపాలెం: పెందుర్తి ప్రథమ శాసనసభ్యుడిగా గుడివాడ అప్పన్న అందించిన సేవలు ఎనలేనివని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. గుడివాడ అప్పన్న కాలనీ వద్ద గల గ్లోబెక్స్ థియేటర్ పక్కన అప్పన్న విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఆయన కుమారుడు, వైఎస్సార్ సీపీ సీఈసీ సభ్యుడు గుడివాడ అప్పలరామ్మూర్తి, అప్పన్న మనవడు, రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌లతో కలిసి డిప్యూటీ సీఎం బుధవారం ఈ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇక్కడి నిరుపేదలకు అప్పన్న ఇళ్ల పట్టాలు అందజేయడంతో.. గుడివాడ అప్పన్నకాలనీగా చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. అనంతరం వారు పేద, వృద్ధ మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్పొరేటర్, గాజువాక సమన్వయకర్త ఉరుకూటి రామచంద్రరావు(చందు), కార్పొరేటర్లు గుడివాడ అనూష, కార్పొరేటర్, బొడ్డు నర్సింహ పాత్రుడు, రాజాన రామారావు, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య, వైఎస్సార్ సీపీ వార్డు ఇన్‌చార్జి గుడివాడ లతీష్, నాయకులు ఉరుకూటి అప్పారావు, గుర్రం రాజేష్, రెడ్డిపల్లి చిట్టిబాబు, ఈటీ సురేష్, గుడివాడ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నేవీ ఉద్యోగుల కోసం కల్యాణ మండపాలు


కల్యాణ మండపాలు ప్రారంభిస్తున్న వైస్ అడ్మిరల్ రాజేష్

తగరపువలస: భీమునిపట్నం తీర ప్రాంతంలోని ఈస్టర్న్ నేవల్ కమాండ్ నేవల్ స్టేషన్ ఉద్యోగుల కోసం 48 వసతి గదులతో కూడిన కల్యాణ మండపాలను బుధవారం వైస్ అడ్మిరల్ రాజేష్ పెందార్కర్ ప్రారంభించారు. ఫ్లాగ్ ఆఫీసర్ కమాండ్ ఇన్‌చార్జి హోదాలో అయన గోదావరి, గోస్తనీ పేర్లతో ఉన్న ఈ భవనాలను ప్రారంభించారు. ఆఫీసర్ దిగువ స్థాయి నేవీ ఉద్యోగులు, డిఫెన్స్ సెక్యూరిటీ కోర్ జవాన్ల కుటుంబాల్లో జరిగే ఫంక్షన్ల కోసం వీటిని వినియోగించనున్నారు.

సహకార బ్యాంక్ అభివృద్ధే లక్ష్యం

- డీసీసీబీ ఛైర్మన్ కోలా గురువులు


డీసీసీబీ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఛైర్మన్ కోలా గురువులు, అధికారులు

గోపాలపట్నం: కేంద్ర సహకార బ్యాంక్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యమని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు(డీసీసీబీ) ఛైర్మన్ కోలా గురువులు అన్నారు. డీసీసీబీ ప్రధాన కార్యాలయంలో బుధవారం ఆయన నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంక్ వ్యాపార లావాదేవీలు రూ.2500 కోట్లు సాధించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. రుణాలు సులభతరం చేసేందుకు వీలుగా అధికార వికేంద్రీకరణ చేశామన్నారు. బ్యాంక్ పర్సన్ ఇన్‌చార్జి కమిటీ సభ్యులు, బ్యాంక్ సీఈవో డీవీఎస్ వర్మ, జనరల్ మేనేజర్ డి.అన్నపూర్ణ, డి.శ్రీనివాసరావు, డీజీఎంలు, ఏజీఎంలు పాల్గొన్నారు.

ఉత్సాహంగా క్రీడా పోటీలు


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న కాశీ విశ్వనాథం

మురళీనగర్: కంచరపాలెం ప్రభుత్వ కెమికల్ ఇంజినీరింగ్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీల్లో నిర్వహిస్తున్న ఇంటర్ పాలిటెక్నిక్ కాలేజీ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ ఉత్సాహంగా సాగుతోంది. వాలీబాల్, అథ్లెటిక్స్, కబడ్డీ, ఖోఖో పోటీలు వివిధ కాలేజీల క్రీడాకారుల మధ్య హోరాహోరీగా సాగాయి. పోర్టు ఇండోర్ స్టేడియంలో విశ్వనాథ స్పోర్ట్స్ క్లబ్‌లో షటిల్ బ్యాడ్మింటన్ పోటీలను ఏపీ వాడోకాయ్ కరాటే సంఘం ఛైర్మన్ బొడ్డేటి కాశీవిశ్వనాథం ప్రారంభించారు.

బాక్సింగ్ పోటీల్లో విశాఖ కుర్రాళ్ల సత్తా


పోటీలో తలపడుతున్న చిన్నారులు

విశాఖ స్పోర్ట్స్/బీచ్ రోడ్డు: సీఎం కప్ బాక్సింగ్ పోటీలు ఫైనల్స్‌కు చేరుకున్నాయి. ఈ పోటీల్లో విశాఖ కుర్రాళ్లు సత్తాచాటుతున్నారు. ఆంధ్రా బాక్సింగ్ సంఘం ఆధ్వర్యంలో బీచ్‌రోడ్‌లో బుధవారం సెమీస్ పోటీలు మూడు విభాగాల్లో జరిగాయి. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న ఈ పోటీలు గురువారంతో ముగియనున్నాయని ఏపీ మారిటైమ్ బోర్డ్ ఛైర్మన్, సంఘం అధ్యక్షుడు కాయల వెంకటరెడ్డి తెలిపారు. జూనియర్ బాలుర 50–52 కేజీల వెయిట్‌లో చరణ్‌పై కృష్ణలీల విజయం సాధించగా.. 54–57 కేజీల వెయిట్‌లో వెంకటేష్‌పై ప్రవీణ్‌కుమార్, 54–57 కేజీల వెయిట్‌లో అజయ్‌పై శివ, 57–60 కేజీల వెయిట్‌లో హర్షవర్ధన్‌పై జశ్వంత్, 60–63.5 కేజీల వెయిట్‌లో భువనేష్‌పై రాము విజయం సాధించి ఫైనల్స్‌కు చేరుకున్నారు. సబ్ జూనియర్ బాలుర విభాగం 35 కేజీల వెయిట్ కేటగిరీలో శివసిద్దార్థ, 35–37లో సూర్యప్రకాష్, 37–40లో కార్తీక్, 40–43లో లక్ష్మణ్, 43–46లో లితేష్, 46–49లో శ్రేయాన్స్, 49–52లో సాయిదుర్గ, 55–58కేజీల వెయిట్‌లో జోష్ సెమీస్‌లో విజయం సాధించి ఫైనల్స్‌కు చేరుకున్నారు. కుబ్ బాలుర 20–22 కేజీల వెయిట్‌లో అనిష్, 26–28లో శ్రీమన్నారాయణ, 28–30లో వికాష్ విజయం సాధించి ఫైనల్స్‌కు చేరుకున్నారు. బుధవారం జరిగిన సెమీస్ పోటీలను వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, డీసీసీబీ ఛైర్మన్ కోలా గురువులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రా బాక్సింగ్ అసోసియేషన్ కార్యదర్శి ఎంఎస్ఎస్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

మూల్యాంకన కేంద్రం పరిశీలన


విద్యార్థితో మాట్లాడుతున్న సౌరభ్ గౌర్

విశాఖ విద్య: ఇంటర్మీడియట్ మూల్యాంకన కేంద్రంగా ఎంపిక చేసిన నగరంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను ఇంటర్ బోర్డు కార్యదర్శి సౌరభ్ గౌర్ బుధవారం పరిశీలించారు. కేంద్రంలో వసతులపై ఆరా తీశారు. వార్షిక పరీక్షల అనంతరం జవాబు పత్రాలు మూల్యాంకనం చేసే క్రమంలో తగిన సౌకర్యాలు కల్పించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. దీనిపై సమగ్ర నివేదికన తనకు అందజేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన కాలేజీలో తరగతుల గదుల్లోకి వెళ్లి విద్యార్థినులతో మాట్లాడారు. వార్షిక పరీక్షలకు ఎలా సన్నద్ధమవుతున్నారో అడిగి తెలుసుకున్నారు. బాగా చదువుకోవాలని సూచించారు. అనంతరం అనకాపల్లి జిల్లాలో మూల్యాంకన కేంద్రంగా ఎంపిక చేసిన ఆదినారాయణ మహిళా జూనియర్ కళాశాలను పరిశీలించారు. ఆయన వెంట ఆర్జేడీ శారద, ఆర్ఐవో రాయల సత్యనారాయణ, విశాఖ, అనకాపల్లి డీవీఈవోలు బి.రాధ, సుజాత పాల్గొన్నారు.

మత్స్యకారుల సామాజిక భవనం కోసం వినతి

ఆరిలోవ: జిల్లాలో మత్స్యకారులకు సామాజిక భవనం నిర్మాణం కోసం స్థలం మంజూరు చేయాలని ఉత్తరాంధ్ర మత్స్యకారుల ఫోరం ప్రతినిధులు బుధవారం కలెక్టర్ ఎ.మల్లికార్జునకు వినతి పత్రం అందించారు. మత్స్యకారుల జీవన పరిస్థితిని పరిగణనలోకి తీసుకొని 1,000 చదరపు గజాల స్థలం మత్స్యకార కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం మంజూరు చేయాలని కోరారు. కలెక్టర్‌కు వినతి పత్రం అందించిన వారిలో ఫోరం అధ్యక్షుడు పుక్కళ్ల నాగరాజు, జనరల్ సెక్రటరీ కొమర అప్పలరాజు ఉన్నారు.

చోరీ కేసుల్లో ఐదుగురి అరెస్టు

టెక్కలి రూరల్ : డివిజన్ పరిధిలో కొద్దిరోజులుగా జరిగిన చోరీ కేసులకు సంబంధించి ఐదుగురు ముద్దాయిలను అరెస్టు చేసినట్లు ఎస్ఐ ఎల్.రామకృష్ణ తెలిపారు. విశాఖపట్నానికి చెందిన గొల్లవెల్లి సంతోష్ రాజ్‌కుమార్, మెడిశెట్టి నాగరాజు, జి.పవన్ కల్యాణ్, సంతబొమ్మాళి మండలం పాత మేఘవరం గ్రామానికి చెందిన నందుపల్లి సంతోష్‌కుమార్, కొత్తూరు మండలం దశరథిపురం గ్రామానికి చెందిన రమేష్‌లు ఈ చోరీలకు పాల్పడినట్లు చెప్పారు. సంతోష్‌రాజ్‌కుమార్ విశాఖపట్నం నుంచి కారు అద్దెకు తీసుకుని మిగిలిన సభ్యులతో కలిసి గ్రామాల్లో తిరుగుతూ తాళం వేసిన ఇళ్లను గుర్తించేవారు. అర్ధరాత్రి సంబంధిత ఇంటికి చేరుకుని తాళాలు పగలుగొట్టి చోరీకి పాల్పడేవారు. ఈ క్రమంలో టెక్కలి పరిధిలోని గోపినాథపురంలో ఓ ఇంట్లో రెండు తులాల బంగారం, సంతబొమ్మాళి మండలం పాత మేఘవరంలో ఆరు తులాల బంగారం, కొత్తూరు మండలం దశరథిపురంలో ఆరు తులాల బంగారం పట్టుకుపోయారు. వీరిందరినీ అరెస్టు చేసి 14 తులాల బంగారం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. అనంతరం కోర్టులో హాజరుపరచగా రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

■ ప్రైవేట్ 10th, One Sitting Inter, B.A, Degree, PG, BBA, BCA, MBA, MCA, Diploma, B.Tech, M.Tech, D.Pharma, B.Pharma, B.SC (Arg), B.SC (Nursing), BEd, BL, Ph.D Eligible for All Govt Jobs, Further Studies and Abroad. Ph: 83417 74299 [V- 796960]

Real Estate

FLAT FOR SALE
■ 1200 sft 2BHK FLAT, 3rd Floor for sale at Subbalaxminagar, Near Sreekanya Theatre, Railway New Colony, VSP. Cont: 84989 65040, 88856 97283. [V-797033]

COMMERCIAL SHOW ROOM
■ Commercial Show Room 2 Floor Building E/F 316 Sq.Yds 40' Road Good Price Immediately Reg. at Suryabagh. Ph : 79958 81655 [V-874]

Services

■ రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయం, వ్యాపార రుణం, తక్కువ వడ్డీ, సిబిల్ అవసరం లేదు, NPA కూడా ధరఖాస్తు చేసుకోవచ్చు, సిటీకాపిటల్ సర్వీస్, విష్ణు,87690 57367. [T-222]

GOLD LOANS
■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 11342]

INDUSTRY FOR SALE
■ Electrical Steel Melting Industry is in good running condition with shed and all related equipment for sale in autonagar, Visakhapatnam-26. Ph : 98491 17086 [V-6348]

OLD AGE HOME
■ Elder Home గాజువాక & అక్కయ్యపాలెం వృద్ధుల ఆశ్రమం. వృద్ధులకు మంచాన వున్న వారికి మంచి వాతావరణం, ఆరోగ్యకరమైన భోజనం 24 గం॥ వైద్యసేవలు. హోమ్‌కేర్ సర్వీస్ కలదు. ఫోన్: 87904 49799, 90103 92178 [V- 797101]

■ వృద్ధులకు మంచాన ఉన్నవారికి & రిటైర్డైన వృద్ధులకు ఆహ్లాదకర వాతావరణంలో తక్కువ రేటుకే షేరింగ్ రూము, డాక్టర్, నర్స్ 24 గం॥ మీ ఇంటివద్దకే సేవలు @ పంజాబ్ హోటల్ జం॥ హైవే ప్రక్కన. ఫోన్ : 63046 41223 [V- 679]

SEPTIC TANK CLEAN
■ బాలాజీ GVMC సెప్టిక్ క్లీనింగ్ హైటెక్ మిషన్‌తో ఇరుగుపొరుగు వారికి ఎటువంటి దుర్వాసన లేకుండా అతి తక్కువ ఖర్చుతో 5 ని॥ల్లో క్లీన్ చేయబడును. ఫోన్ : 90009 29977, 90009 27171 [V-2316]

T.V. REPAIR
■ SVS TV రిపేర్స్ : 83677 16961 LED, LCD, A/C, వాషింగ్ మిషన్స్, ఫ్రిజ్, మైక్రోఓవెన్, మీ ఇంటి వద్దనే స్పాట్ రిపేర్ చేయబడును. 25 సం॥ Ex, 5 సం॥ వారంటీ కలదు. [V-797088]

Wanted

■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచేజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్ / ఫుల్ టైమ్ గా వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర॥ 9177736926. [M-1167562]

■ Part Time Job (5 am to 9 am) : వేకువ జామునే కార్ వాష్‌లో పనిచేయుటకు యువకులు కావలెను. Birla Junction, Asilametta & Gajuwaka. జీతం : 5,000/-. ఫోన్: 79815 73064, 93466 88288 [V-11791]

■ ఉద్యోగ అవకాశాలు : వైజాగ్‌లో నూతనంగా ప్రారంభించబోవు మా సంస్థ నందు పనిచేయుటకు 10th, ఇంటర్, డిగ్రీ చదివిన యువతి, యువకులు కావలెను. పూర్తి వివరాలకు సంప్ర : 79892 80348 [V-6347]

■ వైజాగ్‌లో గల ప్రముఖ షాపింగ్‌మాల్స్‌లో పనిచేయుటకు 19-35 వయస్సు గల యువకులు కావలెను. జీతం : 10,000/- టూ 14,000/- + ఫుడ్, రూమ్, ట్రాన్స్‌పోర్ట్ సదుపాయం కలదు. ఫోన్: 97046 37370, 99499 04532. ఫీజు లేదు. [V-26460]

■ గాజువాకలో ప్రముఖ విద్యా సంస్థలో పనిచేయుటకు టెలీకాలర్స్ (Female Only) కావలెను. Qlf : ఇంటర్ / డిగ్రీ, జీతం : 7వేలు. ఫోన్ : 98485 77745, 96666 94545 [V-794500]

తాజా వార్తల కోసం లాగిన్ అవ్వండి www.sakshi.com

CHANGE OF NAME
I, ANGA APPALA RAJU S/o ANGA PYDI RAJU Residing D.No: 15-2-16/1, Pedapalli Palem, Gangavaram, Pedagantyada, Visakhapatnam-530044, A.P. Have changed my name SEERAM APPALA RAJU (Old name) to ANGA APPALA RAJU (New name) hence after all my documents and correspondence will continue with my New Name ANGA APPALA RAJU for all purposes.

■ రెడీమేడ్‌షాపులో పనిచేయుటకు సేల్స్ స్టాఫ్ కావలెను. లేడీస్‌కు జీ : 9,000/- + కమీషన్ + 4 రోజులు = 11,000/-. జెంట్స్ జీ : 10,000/- + కమీషన్ + 4 రోజులు = 12,000/-. పవన్ షోరూమ్, 5th లైన్, ద్వారకానగర్, వైజాగ్-16. ఫోన్ : 94408 02452, 94406 02456 [V-1344]

■ Wanted Teachers LKG, UKG Science, Social (I[st] to V[th]) Class. Sri Kumar's School, Gajuwaka. Contact : 98490 80588 [V- 796958]

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర. 9573633520, 9059633520. [M-1221890]

■ హైదరాబాద్‌లోని ఆప్తా హోంకేర్‌లో వృద్ధులను చూసుకోవడానికి 21-45 వయసు గల M/F Caretakers కావలెను.జీతం:18-20వేలు, భోజనం, వసతి, ఇన్సూరెన్సు కలవు. 9381848549 [G-1624]

■ అన్ని కులముల వారికి సంబంధములు చూపించబడును. స్త్రీలకు ఫీజు లేదు. బ్రాంచి చేయు వారు, ఏజెంట్లు, ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 94920 33897, 9490416355 (W) www.rohinimarriagelines.com [B-607]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 18K. Ph: 9160900024/ 9640400073 [H-793666]

■ షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో లేడికేర్‌టేకర్స్, లేడినర్సులు, కాంపౌండర్స్, ఆయాలు భార్యాభర్తలు కావలెను. ఫోన్: 9391036931, 9246585901. [HA-12583]

■ ప్రైవేట్ మినీ బ్యాంకులలో పని చేయుటకు అనుభవం గల సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. స్థలం: MVP కాలనీ, విశాఖపట్నం, హన్మకొండ. సెల్: 9704013831. [W-1229342]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి క్లాసిఫైడ్స్ లలితానగర్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం - 16.

మురళీనగర్, మాధవధార	: 90101 33346
NAD, కంచరపాలెం	: 90108 10033
గోపాలపట్నం, పెందుర్తి	: 70759 89701
సీతమ్మధార, ద్వారకానగర్	: 90100 55116
డాబాగార్డెన్స్, జగదాంబ, MVP కోలనీ, మద్దిలపాలెం	90101 96663
గాజువాక	: 97059 33394

విశాఖపట్నం, అనకాపల్లి + అల్లూరి జిల్లా
నాలుగు లైన్లు రూ.475/-
అదనపు లైను రూ.100/-
+ 5% జి.ఎస్.టి. అదనం